**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:307 | సోమవారం జూన్ 08, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# నీట్ పరీక్ష..
## అందుబాటులోకి సిటీ ఇంటిమేషన్ స్లిప్‌లు




నీట్-యూజీ రీ-ఎగ్జామినేషన్‌కు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) కీలక అప్‌డేట్ ఇచ్చింది. అభ్యర్థులకు కేటాయించిన పరీక్షా కేంద్రం ఏ నగరంలో ఉందనే సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్ సాయంతో లాగిన్ కావడం ద్వారా ఈ వివరాలు పొందవచ్చని తెలిపింది.
పేపర్ లీక్ ఆరోపణలతో మే 3న నిర్వహించిన నీటి-యూజీ పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసిన విషయం తెలిసిందే. జూన్ 21న మరోసారి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి కూడా పెన్-పేపర్ విధానంలోనే పరీక్ష ఉంటుందని ఇప్పటికే స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లో 14 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై సీబీఐ ప్రస్తుతం దర్యాప్తు కొనసాగిస్తోంది.

# ఆరంకెల జీతం..
# వీకెండ్స్‌లో బైక్ ట్యాక్సీ డ్రైవింగ్!



సాధారణంగా ఐటీ ఉద్యోగం అంటేనే రూ.లక్షల్లో జీతం.. విలాసవంతమైన జీవితం.. వారాంతాల్లో పార్టీలు.. సాధారణంగా ఇవే గుర్తొస్తాయి. కానీ, ఇదంతా నాణేనికి ఒకవైపే. ఎంత జీతం వచ్చినా పెద్ద పెద్ద నగరాల్లో జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోయింది. దీంతో అదనపు ఆదాయం కోసం కొందరు అదనంగా పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తున్నారు. బెంగళూరుకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కూడా వీకెండ్స్‌లో బైక్ డ్రైవర్ అవతారం ఎత్తాడు. దీనికి సంబంధించి ఓ వ్యక్తి చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.బెంగళూరులోని బన్నెరఘట్టకు వెళ్లడానికి షాబాజ్ ఇటీవల బైక్ ట్యాక్సీ బుక్ చేసుకున్నాడు. ర్యాపిడో డ్రైవర్‌తో మాటలు కలపగా.. అతడు తొలుత కన్నడలో మాట్లాడాడు. పేజి 2లో ▶



# 'సత్యనారాయణ గారూ..కలుద్దాం'.. సీఎం చంద్రబాబు పోస్ట్

అమరావతి: తనను కలవాలన్న ఓ వృద్ధుని కోరికపై స్పందిస్తూ ఏపీ సీఎం చంద్రబాబు 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం కామధేనువులంక గ్రామానికి చెందిన సానబోయిన సత్యనారాయణకు చంద్రబాబు అంటే ఎంతో అభిమానం. ఒక్కసారైనా ఆయన్ను కలవాలని అనుకున్నారు. సోమవారం సిద్ధాంతంలో జరిగే 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమానికి వస్తోన్న సీఎం చంద్రబాబు సభకు వెళ్లేందుకు సత్యనారాయణ సిద్ధమయ్యారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతుండగా ఓ యువకుడు వీడియో తీసి సోషల్ మీడియోలో పోస్ట్ చేశాడు. ఈ విషయం తెలుసుకుని సీఎం చంద్రబాబు స్పందించారు. 'సత్యనారాయణ గారూ.. రేపు సిద్ధాంతంలో కలుద్దాం' అని పోస్ట్ చేశారు.



# మెట్రో విస్తరణను కేంద్ర మంత్రే అడ్డుకుంటున్నారు

- మెట్రో విస్తరణను కేంద్రం అడ్డుకుంటోందని సీఎం ఆరోపణ.
- కిషన్‌రెడ్డి అనుమతులు నిలిపివేస్తున్నారని విమర్శ.
- మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకతపై ఆగ్రహం.
- ఆర్ఆర్ఆర్, ధాన్యం కొనుగోలుపై కేంద్రాన్ని ప్రశ్నించారు.
- జీహెచ్‌ఎంసీ విభజన ప్రజల సౌలభ్యం కోసమేనన్నారు.
- మల్కాజిగిరి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు.
- ఉప్పల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- క్యూర్-1 మొబైల్ యాప్‌ను ప్రారంభించారు.

ఉప్పల్: హైదరాబాద్ మెట్రో విస్తరణకు ప్రతిపాదనలు పంపితే కేంద్రం ఆమోదించడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న ఓ నేత మెట్రో విస్తరణను దిల్లీలో అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కిషన్‌రెడ్డి భాజపాలోనే ఉండి.. కేటీఆర్‌కు సహకరిస్తారని ఆ పార్టీ నేతలే చెబుతున్నారన్నారు. తాను ఏ పార్టీలో ఉన్నా.. ప్రజల కోసం పనిచేస్తానని, ఇతర పార్టీలకు కాదని వ్యాఖ్యానించారు. మెట్రోకు ఎందుకు అనుమతులు రావడం లేదో కిషన్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ భగాయత్ వేదికగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి ఈమేరకు ప్రసంగించారు. ఎన్నికలు ఉన్నప్పుడే రాజకీయాలు చేయాలన్నారు.
పేజి 2లో ▶

# 'గిరెడ్మెట్' ప్రతినిధులతో లోకేశ్ భేటీ..
## ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు విజ్ఞప్తి



రష్యా పర్యటనలో భాగంగా మాస్కోలోని అతిపెద్ద అణుశక్తి మ్యూజియాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. సోవియట్ అణు ప్రాజెక్టు చరిత్రను ఆసక్తిగా తిలకించారు. అనంతరం రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ మినరల్స్ సంస్థ 'గిరెడ్మెట్' ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలను వివరించారు. ఉత్తరాంధ్రలో ఉన్న భారీ ఖనిజ వనరుల ఆధారంగా డీప్ ప్రాసెసింగ్ అండ్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రిఫైనింగ్ హబ్‌ను ఏర్పాటు చేసే అవకాశాలపై చర్చించారు. నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు భాగస్వామ్యం వహించాలని కోరారు. ఏపీలో మెటలర్జీ అల్ట్రా ప్యూర్ సెమీకండక్టర్ ల్యాబ్ ఏర్పాటుకు చొరవ చూపాలన్నారు. పారిశ్రామిక వ్యర్థాలు, మైనింగ్ టెయిలింగ్స్ నుంచి లోహాలు వెలికితీసే సాంకేతికతపై ఆరా తీశారు.

# ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీ రద్దు: పవన్ కల్యాణ్

అమరావతి: ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీలు రద్దు చేసినట్లు పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ విధివిధానాలకు భిన్నంగా జిల్లా నేతల వైఖరి ఉందని పేర్కొన్నారు. జనసేన నేతల తీరుపై మద్దతుదారుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా, నగర, మండల, గ్రామస్థాయి కమిటీలు రద్దు చేసినట్లు ప్రకటించారు. క్రమశిక్షణ లేని చోట వ్యవస్థను సక్రమంగా నిర్వహించలేమని.. కొన్నాళ్ల క్రితమే ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీలను రద్దు చేశామని గుర్తుచేశారు. కొత్త కమిటీని నియమించేవరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ వ్యవహారాలను కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తామన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నం చేస్తున్నాం: హరీశ్‌రావు



# ఏ అంశం మీద చర్చ పెట్టినా సిద్ధమే..
## సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి సవాల్



హైదరాబాద్: ఏ అంశం మీద ఎక్కడ చర్చ పెట్టినా తాను సిద్ధమేనని సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆయన తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరన్నారు. పొలిమేరకు రాకుండా తనను ఆపేవారు తెలంగాణలో ఇంకా పుట్టలేదని వ్యాఖ్యానించారు. "రేవంత్‌రెడ్డిలా నేను పది పార్టీలు మారలేదు. నా పుట్టుక.. చావు.. రెండూ భాజపాలోనే. నేనేంటో తెలంగాణ ప్రజలకు తెలుసు. ఎంత రెచ్చగొట్టినా తొందరపడను. అన్నింటికీ సమయమే సమాధానం చెబుతుంది. ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి. దళితులు, బీసీలు మీ ఇంటికి వచ్చి ధర్నాలు చేస్తారు" అని కిషన్‌రెడ్డి అన్నారు.

# సత్యసాయి జిల్లాలో వందేభారత్‌కు తప్పిన ప్రమాదం



హిందూపురం పట్టణం: ఏపీలోని సత్యసాయి జిల్లాలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం తప్పింది. హిందూపురం రైల్వేస్టేషన్ వద్ద రెండు ఆవులను వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఢీకొంది. కాచిగూడ నుంచి బెంగళూరుకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పెద్దశబ్దం రావడంతో రైలును లోకోపైలట్ నిలిపేశారు. ఏం జరిగిందో తెలియక ప్రయాణికులు కాసేపు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న హిందూపురం రైల్వే అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని రైలును క్షుణ్ణంగా పరిశీలించారు. ఆవుల కళేబరాలను పట్టాల పైనుంచి తొలగించారు.

పేజి 2లో ▶

# రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా గెలిచేది కాంగ్రెస్సే: ఆది శ్రీనివాస్



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాదని కవిత అంటున్నారని, కానీ.. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా తామే గెలుస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కల్యాణ్‌కు సంబంధించిన భూములపై కవిత దగ్గర ఆధారాలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, ఆ మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హైడ్రా ద్వారా రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడామని తెలిపారు. పేజి 2లో ▶

## మృతి చెందిన రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన చప్పిడి రాము



**జనసముద్రంన్యూస్, కారంపూడి, జూన్ 7;**
పల్నాడు జిల్లా కారంపూడి శివారులోని శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసే పేట సన్నిగండ్ల గ్రామానికి చెందిన ఇరిగే నరసయ్య( 35) ఆదివారం మృతి చెందారు. అతని కుటుంబాన్ని టిడిపి నేత చప్పిడి రాము సందర్శించి, వారి మృతి దేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే పోతురాజు గుట్ట మీద కర్లకుంట ఆనందరావు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మృతి చెందిన కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అండగా ఉంటారని ఈ సందర్భంగా చప్పిడి రాము వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చావా వీరాంజనేయులు, నంబూరి సైదయ్య, దొడ్డ వెంకటనారాయణ పాల్గొన్నారు.

## దేరంగుల రామచంద్ర భౌతిక కాయానికి నివాళులర్పించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి





**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 7**
రాయచోటి రూరల్ మండలం,పెమ్మాడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గరుగుపల్లెకు చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యులు దేరంగుల రామచంద్ర అనారోగ్యంతో మృతి చెందడంతో సంతాపం వ్యక్తం చేసిన రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, దేరంగుల రామచంద్ర ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని,వారి మరణం కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి, పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.
మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మృతుని కుటుంబ సభ్యులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పచ్చదనం ప్రాణి కోటికి, జీవన విధానానికి ప్రాణదారం

### మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 7**
లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆదివారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండీ షఫీ నాయక్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పచ్చదనం ప్రాణికోటికి జీవన విధానానికి ప్రాణాధారమని పేర్కొన్నారు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు పర్యావరణ దినోత్సవ పురస్కరించుకుని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా చెట్లను నాటడం పెంచడం అలవర్చుకోవాలని తెలియజేశారు ఎక్కడైతే చెట్లు ఎక్కువగా ఉంటాయో ఆ పరిసర ప్రాంతాల్లో వర్షాలు ఎక్కువగా పడతాయని వర్షాలు ఎక్కడైతే ఎక్కువగా పడతాయో అక్కడ జీవ సమతుల్యత ఉంటుందని తెలిపారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లను నాటడం అలవర్చుకోవాలని ఆయన సూచించాడు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెంబర్ భాస్కర్ రెడ్డి, ఆస్పత్రి డైరెక్టర్ కొండూరు వెంకటరామరాజు, అమీర్, మహమ్మద్, ధర్మారెడ్డి, సునీల్ రమణ, బసయ్య ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భార్య, అత్తామామల దాడి.. ఆర్మీ ఉద్యోగి మృతి

మెదక్: పట్టణంలోని మిలిటరీ కాలనీలో ఆర్మీ ఉద్యోగి హత్యకు గురయ్యాడు. ఆర్మీలో సుబేదార్‌గా ఉన్న పొన్నం కుమార్‌గౌడ్ (49)ను అతడి భార్య, అత్తామామలే అంతమొందించారు. ఉత్తరాఖండ్‌లో విధులు నిర్వహిస్తున్న కుమార్‌గౌడ్.. సెలవులపై నెలక్రితం ఇంటికి వచ్చాడు. 15 రోజుల క్రితం భార్య పద్మతో గొడవపడ్డాడు. దీంతో ఆమె పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయారు. ఈ క్రమంలో కుమార్ ఇద్దరు మహిళలను ఇంటికి తీసుకొచ్చాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం తెలుసుకున్న అతడి భార్య.. పుట్టింటి నుంచి తిరిగివచ్చారు. అర్ధరాత్రి కుమార్‌పై భార్య, అత్తామామ, బావమరిది కలిసి దాడి చేశారు. దీంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## ఏపీఎల్ మ్యాచ్‌లు.. విద్యార్థులకు ఉచిత ప్రవేశం: ఆంధ్రా క్రికెట్ సంఘం



విజయవాడ: ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) క్రికెట్ పోటీలు ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్నాయి. గత ఏడాది విశాఖట్నంలోనే ఏపీఎల్ పోటీలు జరగ్గా.. ఈ ఏడాది నుంచి విశాఖతోపాటు కడప, మంగళగిరిలోనూ నిర్వహించనున్నట్లు ఆంధ్రా క్రికెట్ సంఘం అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.
"ప్రారంభ మ్యాచ్ విశాఖపట్నంలో.. ఫైనల్ మ్యాచ్ ఈ నెల 30న మంగళగిరిలో నిర్వహించనున్నాం. టోర్నీలో మొత్తం 7 జట్లు పాల్గొంటున్నాయి. మొదటి దశ మ్యాచ్‌లు విశాఖలో, రెండో దశ కడపలో, చివరి దశ మంగళగిరిలో జరుగుతాయి. విద్యార్థులకు ఉచితంగా స్టేడియంలో ప్రవేశం కల్పించనున్నాం. పోటీలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మూడు ప్రాంతాల్లో ఏపీఎల్‌పై ఫ్లాష్‌మాబ్‌లు నిర్వహిస్తున్నాం. ఏపీఎల్ ద్వారా క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నాం" అని తెలిపారు.

## ఇండియా కూటమి కీలక సమావేశానికి టీవీకే?



దిల్లీ: భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీయేను ఎదుర్కోవడమే లక్ష్యంగా ఏర్పాటైన ఇండియా కూటమి సోమవారం కీలక సమావేశం కానుంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిలోని డీఎంకే ఫ్రంట్ చవిచూసిన వేళ ఈ భేటీ జరుగుతుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. భవిష్యత్ వ్యూహాలు, పార్టీల మధ్య సమన్వయం సాధించడమే ఎజెండాగా ఈ సమావేశం జరగనుంది.
దేశ రాజధాని దిల్లీలోని కానిస్టిట్యూషనల్ క్లబ్ వేదికగా సోమవారం జరిగే ఈ సమావేశానికి ఇండియా కూటమి నేతలైన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, తృణమూల్ కాంగ్రెస్ నుంచి మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ నుంచి అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నుంచి తేజస్వి యాదవ్, శివసేన (యూబీటీ) ఉద్ధవ్ ఠాక్రే, వామపక్ష పార్టీ నేతలు పాల్గొననున్నారు.
23 పార్టీలు 'ఇండియా జన్‌బంధన్' సమావేశానికి హాజరుకానున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ వెల్లడించారు. విపక్ష పార్టీలన్నీ ఐక్యంగా ఉన్నాయని పేర్కొన్నారు. కొన్ని పార్టీలు అనివార్య కారణాలతో భేటీకి గైర్హాజరవుతున్నప్పటికీ.. మోదీ ప్రభుత్వ విధానాలు, చర్యలను వ్యతిరేకిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే, ఈ భేటీకీ డీఎంకే, ఆమ్‌ఆద్మీ పార్టీ దూరంగా ఉండే అవకాశం ఉందని తెలిస్తోంది. ఆప్ గత కొన్నాళ్లుగా ఇండియా కూటమి కార్యక్రమాలకు దూరంగా ఉంటుండగా.. తమిళనాడులో టీవీకే కూటమిలో కాంగ్రెస్ చేరడంపై డీఎంకే గుర్రుగా ఉంది. అదే సమయంలో విజయ్ పార్టీ తమిళ వెట్రిగ కళగం (౧ఎఖ) ఈ భేటీకి హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. 2024 ఎన్నికలకు ముందు ఇండియా కూటమి ఏర్పాటు కాగా.. అదే ఏడాది జూన్ 1న కీలక సమావేశం జరిగింది. 2025 ఆగస్టు 7న రాహుల్ గాంధీ ఇండియా కూటమి నేతలకు తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఎలాంటి సమావేశాలూ జరగలేదు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం ఇప్పుడు కూటమి భేటీ అవుతోంది.

## గర్భిణికి పోషకాహారం పంపిణీ.. ప్యాకెట్‌లో చనిపోయిన పాము పిల్ల




మధ్యప్రదేశ్‌లోని పాంఢుర్ణా జిల్లాలో ఊహించని ఘటన చోటుచేసుకుంది. ఓ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణికి పంపిణీ చేసిన పోషకాహార ప్యాకెట్‌లో చనిపోయిన పాము పిల్ల కనిపించడం కలకలం రేపింది. తీవ్ర భయాందోళనకు గురైన ఆమె కుటుంబీకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.
కర్ఫాట్ కామతీ గ్రామానికి చెందిన ఓ గర్భిణి స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో ఇటీవల కొన్ని పోషకాహార ప్యాకెట్‌లు తీసుకున్నారు. తెరచి చూడగా.. ఒకదాంట్లో చనిపోయిన పాము పిల్ల ఉండటం చూసి అవాక్కయ్యారు. ఈ విషయం తెలిసి భయాందోళనకు గురైన కుటుంబీకులు, గ్రామస్థులతో కలిసి అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి సిబ్బందితోపాటు ఉన్నతాధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
వెంటనే రంగంలోకి దిగిన మహిళా శిశు సంక్షేమాభివృద్ధి శాఖ అధికారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ కోసం ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. ఆహార ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకొని నమూనాలను టెస్టింగ్‌కు పంపించామని, నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# ఆరంకెల జీతం.. వీకెండ్స్‌లో బైక్ ట్యాక్సీ డ్రైవింగ్!

మొదటిపేజీ తరువాయి
అయితే, షాబాజ్‌కు కన్నడ రాకపోవడం గమనించి వెంటనే ఇంగ్లిష్‌లో సంభాషణను కొనసాగించాడు. 'మీరేం చేస్తుంటారని షాబాజ్‌ని అడగ్గానే.. సాఫ్ట్‌వేర్ ఎంప్లాయీ' అంటూ సమాధానం ఇచ్చాడు. 'మరి మీరు?' అని అడగ్గానే.. 'నేను కూడా' అనే సమాధానం వచ్చింది. 'ఎంఎన్‌సీలో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా పనిచేస్తున్నా. ఆరెంకల జీతం. కానీ, వారం చివరిరోజుల్లో బైక్ ట్యాక్సీ నడుపుతా. నాకు పెళ్లయ్యింది. పిల్లలున్నారు. కుటుంబాన్ని పోషించాలంటే అదనపు ఆదాయం కావాలి కదా!' అంటూ ఆ వ్యక్తి నుంచి సమాధానం వచ్చింది.
అతడి మాటలు తనను ఆలోచనలో పడేశాయంటూ షాబాజ్ ఎక్స్ వేదికగా చెప్పుకొచ్చాడు. ఇంత జీతం ఉంటూ ఇలా కష్టపడుతున్నారంటే.. బెంగళూరు వంటి నగరాల్లో జీవించడం ఎంత కష్టంగా మారిందో కదా!' అంటూ పోస్ట్ పెట్టాడు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందించారు. హైదరాబాద్ నగరంలోనూ చాలా మంది పరిస్థితి ఇదేనంటూ పేర్కొన్నారు. అదనపు ఆదాయం కోసం ఇలా బైక్ డ్రైవర్‌గా అవతారమెత్తే బదులు.. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం ద్వారా అధికాదాయం పొందొచ్చంటూ మరికొందరు సలహా ఇచ్చారు.

# మెట్రో విస్తరణను కేంద్ర మంత్రే అడ్డుకుంటున్నారు

మొదటిపేజీ తరువాయి
"గుజరాత్‌లో సబర్మతి రివర్‌ఫ్రంట్, దిల్లీలో యమునా రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేసుకున్నారు. యూపీలో గంగానది ప్రక్షాళన చేశామని అక్కడి సీఎం యోగి చెప్పుకొన్నారు. ప్రధాని మోదీ నదులను ప్రక్షాళన చేశారని భాజపా నేతలు గొప్పగా చెప్పుకొంటున్నారు. మూసీ ప్రక్షాళనను మాత్రం వ్యతిరేకిస్తున్నారు. ఈ నెల 15 తర్వాత మా కార్యాచరణ మారుతుంది. మెట్రో విస్తరణకు ఎందుకు అనుమతి ఇవ్వరో.. రాష్ట్రంలో మొత్తం ధాన్యాన్ని ఎందుకు కొనరో.. ఆర్‌ఆర్‌ఆర్‌కు నిధులు ఎందుకు ఇవ్వరో.. మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తాం. మంచి పనుల విషయంలో రాజకీయాలు చేయొద్దు.
ఓఆర్‌ఆర్ లోపలే దాదాపు 1.34 కోట్ల మంది ప్రజలు ఉన్నారు. ఈ స్థాయి జనాభాకు సదుపాయాలు కల్పించడమంటే ఆషామాషీ కాదు. పరిపాలన సౌలభ్యం కోసమే జీహెచ్‌ఎంసీని మూడుగా విభజించాం. కానీ.. రాజకీయ లబ్ధి కోసమే విభజించామని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజల సౌలభ్యం కోసం ఉప్పల్‌లోనే మున్సిపల్ ఆఫీసు ఏర్పాటు చేస్తున్నాం. రాజకీయంగా కిందపడిన నన్ను మళ్లీ నిలబెట్టింది మల్కాజిగిరి ప్రజలే. కేంద్రం సహకారం లేకపోవడంతో అప్పుడు ఎంపీగా అనుకున్న పనులు చేయలేకపోయాను. ఇప్పుడు ముఖ్యమంత్రిగా మల్కాజిగిరిని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకున్నాను" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**క్యూర్ యాప్ ఆవిష్కరణ**
ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన వాటిలో.. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణం, ఉప్పల్‌లో వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం, ఏవోసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణాలు వంటివి ఉన్నాయి. అదేవిధంగా క్యూర్-1 మొబైల్ యాప్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా ఆస్తి పన్ను, విద్యుత్, నీటి బిల్లులు చెల్లించే అవకాశం కల్పించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నం చేస్తున్నాం: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: గతంలో కృష్ణా, ఇప్పుడు గోదావరి నీటిని మళ్లించేందుకు తెలంగాణను మోసం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. గోదావరి-కావేరి అనుసంధానం పేరుతో ఏపీ ప్రభుత్వం నదీ జలాల తరలింపునకు మరోసారి ప్రయత్నిస్తోందన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
"గోదావరిలో సర్‌ప్లస్ వాటర్ లేదు. సర్‌ప్లస్ వాటర్ లేదని కేంద్రం చెప్పిన మాటనే బీఆర్‌ఎస్ పార్టీ బయటపెట్టింది. సమ్మక్కసాగర్, నాగార్జునసాగర్.. సోమశిల నుంచి కావేరీ గత ప్రతిపాదన. తెలంగాణ భూభాగమే టచ్ చేయకుండా ఏపీ ప్రభుత్వం నదుల అనుసంధానం చేస్తోంది. పోలవరం నుంచి నల్లమల సాగర్.. అక్కడి నుంచి కావేరీ అనుంసధానం చేయాలని ఏపీ ప్రతిపాదన. కేంద్ర ప్రభుత్వ నిధులతో మళ్లించుకునేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇదే జరిగితే.. తెలంగాణకు ఒక్క చుక్క నీరు కూడా రాదు, జాతీయ ప్రాజెక్టు రాదు. గోదావరి-బనకచర్లను మొదట బయటపెట్టిందే బీఆర్‌ఎస్ పార్టీ. దీనిపై ప్రశ్నించింది కూడా మా పార్టీయే" అని హరీశ్‌రావు అన్నారు.

## రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా గెలిచేది కాంగ్రెస్సే: ఆది శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి
"బీఆర్‌ఎస్ ప్రభుత్వం భూ కబ్జాలకు ద్వారాలు తెరిచి అవినీతి చేసింది. వాటిపై కవిత మాట్లాడాలి. కేటీఆర్, హరీశ్ రావు భూ కబ్జాలకు పాల్పడి బినామీల పేరిట వాటిని మార్చిన విషయం ఆమెకు తెలుసు. టీఆర్‌ఎస్‌కు ప్రజల్లో ఆదరణ లేకపోవడంతోనే అసత్య ఆరోపణలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్లు ఆధారాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి" అని ఆది శ్రీనివాస్ చెప్పారు.

# సత్యసాయి జిల్లాలో వందేభారత్‌కు తప్పిన ప్రమాదం

మొదటిపేజీ తరువాయి
రైలు సురక్షితంగా ఉందని నిర్ధారించి ముందుకు వెళ్లేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దాదాపు అరగంట అనంతరం వందేభారత్ తిరిగి తన ప్రయాణాన్ని కొనసాగించింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు.

## అదో మురికి కీటకం..పేరు మార్చుకోండి! - కాక్రోచ్ పార్టీపై హరియాణా మంత్రి




'కాక్రోచ్ జనతా పార్టీ'పై హరియాణా మంత్రి అనిల్ విజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ పోరాటం చేసే హక్కు ఉందన్నారు. అయితే, బొద్దింక ఓ మురికి కీటకమని, దాన్ని ఓ చిన్న పిల్లాడు కూడా కాలితో నలిపేయగలడని అన్నారు. అందుకే పేరు మార్చుకోవాలని ఆ పార్టీకి సూచించారు.

**యువత ప్రశ్నించాల్సిందే - అభిజీత్**
పరీక్షల నిర్వహణలో లోపాలకు కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను రాజీనామా చేయించే బాధ్యత ప్రధాని మోదీదేనని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. స్వస్థలం శంభాజీనగర్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన.. పేపర్ లీకేజీలపై ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. ఐదేళ్లకు ఓసారి ఓటు వేయడం మాత్రమే రాజకీయం కాదని, ఎవరికి ఓటు వేశామో వారిని ప్రశ్నించాలన్నారు. యువత గళం విప్పినప్పుడే వ్యవస్థ సరిగ్గా పని చేస్తుందన్నారు.

# గ్రామీణ మీ సేవ నిర్వాహకుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

●కమీషన్, సర్వర్ సమస్యల పరిష్కారం -- భూభారతి సేవలు తిరిగి మీ సేవలో అందుబాటులోకి తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**చింతపల్లి, జూన్ 7 జనసముద్రం న్యూస్ ప్రతినిధి**




గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలను అందిస్తున్న మీ సేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సాంకేతిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు. గ్రామీణ మీ సేవ కేంద్రాల మనుగడకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కమీషన్ చెల్లింపులు ఆలస్యమవడం వల్ల కేంద్రాల నిర్వహణ భారంగా మారిందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, విద్యుత్ బిల్లులు, ఇంటర్నెట్ ఛార్జీలు, సిబ్బంది జీతాలు వంటి ఖర్చులను భరించడం కష్టంగా మారిందన్నారు. ప్రతి నెల తమకు రావాల్సిన కమీషన్‌ను 5వ తేదీలోపు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సేవలపై నిర్వాహకుల కమీషన్ శాతం పెంచాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో తరచూ ఎదురవుతున్న ఇంటర్నెట్, విద్యుత్ సమస్యల కారణంగా సేవల నిర్వహణకు తీవ్ర ఆటంకం కలుగుతోందని తెలిపారు. మీ సేవ కేంద్రాలకు రాయితీ విద్యుత్, ప్రభుత్వ ఫైబర్ ఇంటర్నెట్ సదుపాయం, సబ్సిడీపై ఖూూ, సోలార్ పరికరాలు అందించాలని కోరారు.అదేవిధంగా గతంలో అందుబాటులో ఉన్న 1బి పహాని, =ూ=, భూభారతి పేమెంట్ సేవలను తిరిగి మీ సేవ కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సేవలు అందుబాటులో ఉంటే గ్రామీణ ప్రజలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు మీ సేవ కేంద్రాలకు ఆదరణ పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.డిజిటల్ అసిస్టెంట్ల ప్రభావంతో మీ సేవ కేంద్రాలకు ఆదరణ తగ్గుతోందని, కొన్ని ప్రభుత్వ దరఖాస్తులను తప్పనిసరిగా మీ సేవ కేంద్రాల ద్వారానే స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సర్వర్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పోర్టల్స్‌ను యూజర్ ఫ్రెండ్లీగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు.గ్రామీణ మీ సేవ నిర్వాహకులను ప్రభుత్వ డిజిటల్ సేవల విస్తరణలో కీలక భాగస్వాములుగా గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## భద్రాచలంలోరామ నారాయణ, ఆస్థాన (పురోహితు ని) పండితుని వివాదాల గురించి సీత డైరెక్టర్ దృష్టికి తెచ్చిన గాయత్రిబ్రాహ్మణ సేవాసంఘం.

**జన సముద్రం న్యూస్ జూన్ 07 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**





స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ (ంఖ) డైరెక్టర్ డా,, చిలకపాటి. విజయ రాఘవాచార్యులు ఆదివారందివ్య క్షేత్రం భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామివారిని దర్శించి శ్రీ సీతారాముల నిత్య కళ్యాణ మహోత్సవాన్ని కూడా దర్శిం చి అర్చకుల ఆశీస్సులు పొందారు.
భద్రాచలం వచ్చిన సీత డైరెక్టర్ ను గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు కూడా అయిన రామా వఝుల. రవికుమార్ రామాలయంలో, ఐ టి సి బిపిఎల్ గెస్ట్ హౌస్ లో సీతా డైరెక్టర్ విజయ రాఘవాచార్యులను కలసి రామ నారాయణ, గోత్ర ప్రవరల వివాదం మరియు గత మూడున్నర సంవత్సరాలుగా ఆస్థాన పురోహిత పండితుని నియమించకపోవడం మొదలగు విషయాల గురించి, సీత. డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి గత 50 ఏళ్లుగా సీతారాముల కళ్యాణం గురించి త మకు తెలిసిన విషయాలను డైరెక్టర్ గారికి వివరించారు. గతంలో భద్రాచలం రామాలయం ఆస్థాన పురోహిత పండితునిగా బాధ్యతలు నిర్వర్తించిన స్వర్గీయ బ్రహ్మశ్రీ చల్లా. కోదండరామయ్య శర్మ గారి వద్ద సుమారు1980ల వరకు తాను పురోహిత మంత్రపా టాలు నేర్చు కున్నానని, రామాలయంలో నే మంత్ర పాటాలు మాకు చెప్పే వారని, మంత్రాలు నేర్చుకుంటూ గురువుగారితో పాటు తాము కూడా స్వామి కార్యంలో పాల్గొనే వారమని,
ఆస్థాన పండితులు గ్రామంలో లేని సమయాల్లో రామాలయంలో గురువుగారి పక్షానపంచాంగ శ్రవణం మేమే చేసేవారమని, స్వామివారి నిత్య కళ్యాణాలలో కూడా గురువుగారి తో ఉండడం వల్ల కళ్యాణ సమయంలో శ్రీరామునిది వశిష్ట గోత్రంగా సీతామాత గోత్రంగౌతమసగోత్రం గా చెప్పూ, సీత దేవి తండ్రి జనక మహారాజు, తాత హ్రస్వ రోమ మహారాజు, ముత్తాత స్వర్ణ రోమ మహారాజు, పేర్లు చెప్పేవారు,శ్రీరామచంద్రుని తండ్రి జనక మహారాజు, తాత అజమహారాజు, ముత్తాత నాభాగ మహారాజు ఈ విధంగా సీతారాముల గోత్ర ప్రవరలు వల్లిస్తూ స్వామివారి కళ్యాణం జరిపించేవారు.2015 సం,, నుండి పుష్కర పట్టాభిషేకం పేరుతోనిర్వహించిన సీతారాముల కళ్యాణం లో ఏక పత్నీవ్రతు డైన శ్రీరాముని పేరును బహు భార్యను గల నారాయణునిగా మార్పు చేశారని, ఈ విధానం వల్ల ఆదర్శ దంపతులైన సీతారాములకు అపచారం జరుగుతున్నదని,
ఈపొరపాటును సవరించమని గత 16 ఏళ్లుగా అనేకమంది రామ భక్తులు విజ్ఞప్తులు చేస్తున్నా పెడచెవిన పెడుతూ ,,అంతా మా ఇష్టం,, అనే విధంగా వ్యవహరిస్తూ శ్రీరామ భక్తులను మనోవేదనకు గురి చేస్తున్నారని, విజ్ఞులైన మీరుఈ విషయాలపై దృష్టి పెట్టి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి,వశిష్ట సమానమైన ఆస్థాన పండితుని పోస్టు కు భక్త రామదాసు గారి హయాం నుండి ఎంపిక చేస్తున్న విధంగా సమర్థుడైన వైదిక స్మార్త పురోహితుని నియమించి సీతారాముల నిజమైన గోత్ర ప్రవరలతో స్వామివారి కళ్యాణం జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సీత డైరెక్టర్ శ్రీమాన్ విజయ రాఘవాచార్యుల వారికి విజ్ఞప్తి చేయడం జరిగిందని రామావఝుల తెలిపారు.
సర్వేజనా సుఖినోభవంతు.

# మహబూబాబాద్ జిల్లా.గూడూరు మండలంలో విస్తృత నాకాబందీ తనిఖీలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 7**







మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ తిరుపతి రావు పర్యవేక్షణలో గూడూరు సర్కిల్ పరిధిలో ప్రత్యేక నాకాబంది కార్యక్రమం నిర్వహించబడింది. గూడూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని మూడు ప్రధాన మార్గాల్లో ఈ తనిఖీలు చేపట్టారు.
ఈ కార్యక్రమంలో గూడూరు సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లకు చెందిన వివిధ హోదాల 32 మంది పోలీసు సిబ్బంది, నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్‌తో కలిసి పాల్గొన్నారు. నాకాబందీ సందర్భంగా సుమారు 120 వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా, నంబర్ ప్లేట్లు లేని 09 వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చర్యలు చేపట్టారు.
గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, అక్రమ రవాణా మరియు అనుమానాస్పద వస్తువుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా బీసీఎం డిపో బస్సులను సైతం పూర్తిగా తనిఖీ చేయగా ఎటువంటి అనుమానాస్పద పదార్థాలు గుర్తించబడలేదు.
గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, ప్రజలు ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.
గూడూరు మండలాన్ని గంజాయి రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ నిరంతరం ప్రత్యేక చర్యలు కొనసాగిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

# గోపాలపూర్ క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం -- స్కూటీదారుడికి తీవ్ర గాయాలు

**ఎల్కతుర్తి, జూన్ 7(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని గోపాలపూర్ క్రాస్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ స్కూటీదారుడు తీవ్రంగా గాయపడ్డాడు.వివరాల్లోకి వెళ్తే, గోపాలపూర్ నుంచి ముల్కనూర్ వైపు వెళ్తున్న ట్రాలీ ఆటో (అప్పి)ను ముల్కనూర్ నుంచి ఎల్కతుర్తి వైపు స్కూటీపై వస్తున్న వ్యక్తి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఎల్కతుర్తి గ్రామానికి చెందిన అంబాల కొమరయ్య ఎడమ కాలు మోకాలి వద్ద తీవ్రంగా విరిగినట్లు సమాచారం.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.గోపాలపూర్ క్రాస్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలను నివారించేందుకు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ ఎడ్లపల్లి నాగయ్య గారికి ఘన నివాళి అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 07,**



మధిర మండలం దెందుకూరు గ్రామానికి చెందిన ఎడ్లపల్లి నాగయ్య గారు అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ మాజీ జడ్పిటిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి నాగభూషణం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడ్లపల్లి నాగయ్య గారు కాంగ్రెస్ పార్టీకి సేవ చేశారని సంఘం అధ్యక్షులుగా సొసైటీ చైర్మన్ గా వివిధ హోదాలో కాంగ్రెస్ పార్టీకి సేవలందించారని వారు మృతి చెందటం కాంగ్రెస్ పార్టీకి తీర్చని లోటని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు శివాలయం కమిటీ మాజీ చైర్మన్ పాటీబండ్ల సత్యంబాబు దెందుకూరు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య ఖమ్మంపాడు సర్పంచ్ బట్ట అంజన బాబు గ్రామ శాఖ అధ్యక్షులు ఊట్ల రాంబాబు ఐతం ప్రసాద్ కోటా డేవిడ్ ఫతేపురపు సంగయ్య దొండపాటి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

## ఘనంగా మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు

**జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 7,2026**



కాగజ్ నగర్ పట్టణంలో ఆదివారం రోజు
తెలంగాణ జర్నలిస్టుల ఉద్యమ రథసారధి, టి డబ్ల్యూ జె ఎఫ్ వ్యవస్థాపక నేత మామిడి సోమయ్య జన్మదిన వేడుకలను టి డబ్ల్యూ జె ఎఫ్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు వడ్నాల వెంకన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న సోమయ్య పాత్రికేయ సమాజానికి ఆదర్శప్రాయులని, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ వ్యవస్థాపకులుగా, ఫెడరేషన్ నిర్మాణ శిల్పిగా ఆయన సేవలు అనిర్వచనీయమని .
పాత్రికేయ శిరోమణి, డాక్టర్ ఆఫ్ జర్నలిజం వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్న సోమయ్య , 61వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆయన సేవలు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడేలా ఆయనకు శక్తిని ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ ఆయనకు మరొక్కసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు కడారి శ్రీనివాస్, అర్షదలి, రాజనర్సు, వెంకటేష్, తరుణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పోలీసు కానిస్టేబుల్ కుమారుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క గారు

**తాడ్వాయి మండల ప్రతినిధి సుధాకర్ దుబాసి తేదీ:07.06.2026 తాడ్వాయి మండలం , మేడారం , కొత్తూరు... గ్రామం.....లో**



ములుగు పోలీసు హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తున్న మేడారం గ్రామానికి చెందిన కుర్శం అశోక్ గారి కుమారుడు కుర్శం హర్షవర్ధన్ గారు ఈ నెల 05.06.2026 నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా ఈ రోజు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు కొత్తూరు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు జాలిగపు జంపన్న , కుమార్ గారి నానమ్మ గారు ఇటీవలే అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు .....
అదేవిధంగా తాడ్వాయి మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ కు సర్జరీ అవ్వగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని తొందరగా కోరుకోవాలని ఆకాంక్షించారు......

## బంధన నరసింహస్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా పేదలకు దుస్తులు ఆహారం పంపిణీ

**నరసాపురం జూన్ 07 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**




తెలుగుదేశం పార్టీ నర్సాపురం నియోజకవర్గ ఇంచార్జి పొత్తూరి రామాంజనేయరాజు (రామరాజు) అన్నారు. నర్సాపురం మండలం రుస్తుంబాద గ్రామంలోని లెప్రసి కాలనీలో వారికి ముత్యాలపల్లి గ్రామ మాజీ అధ్యక్షుడు బంధన నరసింహస్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు విజయ్ కుమార్ ఆర్థికసాయంతో ఆరోగ్యవర్షిణి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ కాలనీ వాసులకు దుస్తులను రామరాజు చేతుల మీదుగా పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ బంధన నరసింహస్వామి, విజయ్ కుమార్, ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, తెదేపా మండల అధ్యక్షుడు వాతాడి ఉమా, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నక్కా ఆనంద్ బాబు, ఆరోగ్యవర్షిణి ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబుదొంగ శ్రీను నరసాపురం నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు, అద్దాల కోటేశ్వరావు, దాసరి సురేష్ తదితరులు ఉన్నారు.

# స్వర్ణాల చెరువులో సామూహిక యోగాకు విశేష స్పందన

- సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు యోగా దివ్య ఔషధం :
- జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు

**నెల్లూరు, జూన్ 7 : జనసముద్రం జిల్లా ప్రతినిధి**





యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని చాటి చెబుతూ నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమానికి నెల్లూరులో విశేష స్పందన లభించింది.ఆదివారం స్వర్ణాల చెరువు ట్యాంక్‌బండ్ వద్ద ఇరుగాలమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో యోగాంధ్ర–2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అధిక సంఖ్యలో యోగాభ్యాసకులు పాల్గొని యోగా సాధన చేశారు.జాయింట్ కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు ప్రజలతో కలిసి యోగాసనాలు ఆచరించారు. స్వర్ణాల చెరువు ప్రాంతం యోగ సాధకులతో కళకళలాడింది.మనసును శరీరంతో అనుసంధానించే అద్భుత ప్రక్రియ యోగా : జేసీఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరం యోగ అని పేర్కొన్నారు. చంచలమైన మనసును ఏకాగ్రతతో శరీరంలో నిలిపి ఉంచే ప్రక్రియ యోగ అని తెలిపారు. శరీరం, మనసు ఒకే లక్ష్యంపై కేంద్రీకృతమైతే మనిషి అద్భుత విజయాలు సాధించగలడని అన్నారు.యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లా నలుమూలలకు విస్తరించేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల దినచర్యలో యోగాను భాగం చేయడమే యోగాంధ్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా అనారోగ్యాలకు దూరంగా ఉండి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు.యోగాంధ్ర–2026 కార్యక్రమంలో భాగంగా జూన్ 8న రామతీర్థం బీచ్ వద్ద, జూన్ 12న రెసిడెన్షియల్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో థీమాటిక్ యోగా, జూన్ 16న రామతీర్థం బీచ్‌లో, జూన్ 17న స్వర్ణాల చెరువు వద్ద ప్రత్యేక పర్యాటక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో భారీ స్థాయిలో సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.యోగా గురువులు ముత్యాల రవీంద్ర, సలీనా పర్యవేక్షణలో యోగాభ్యాసకులు యోగాసనాలు వేశారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి, ఐటిడిఏ పీఓ శ్రీనివాసరావు, ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసరాజు, మున్సిపల్ కార్పొరేషన్ డీడీ మాధురి, మెప్మా, డీఆర్డీఏ పీడీలు కిరణ్ కుమార్, నాగరాజకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఇలాకాలో చెలరేగిపోతున్న మట్టి మాఫియా

- ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారంటూ ఆరోపణలు

**పాలకొల్లు, జూన్ 7 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**





పాలకొల్లు నియోజకవర్గం మండలం పరిధిలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా సాగుతున్నాయంటూ స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకొల్లు మండలంలోని గోరింతాడ సగం చెరువు తదితర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారి గుండా ప్రయాణించే ప్రయాణికులు రహదారిపై పడిన మట్టిదిమ్మల పైనే ప్రమాదకర ప్రయాణం సాగించాల్సి వస్తుందని పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే కాకుండా పర్యావరణానికి కూడా నష్టం జరుగుతోందని వాహన ప్రయాణం ప్రమాదకరంగా మారుతుంది స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. అక్రమ మట్టి తవ్వకాలపై ప్రశ్నించిన కొందరు గ్రామస్థులను కొందరు వ్యక్తులు బెదిరింపులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు కూడా వెలువడుతున్నాయి. తాము మంత్రి అనుచరులమంటూ వ్యవహరిస్తూ ప్రశ్నించే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే మట్టి రవాణాకు సంబంధించిన అనుమతులు, నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారుల నుంచి లేదా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.

# వివాహ మహోత్సవానికి హాజరైన ఎమ్మిగనూరు ఇంచార్జి .....ఎర్రకోట రాజీవరెడ్డి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు జూన్ 7**





గోనెగండ్ల ఎంపీపీ టి.నసరుద్దీన్ మనవరాలి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి

గోనెగండ్ల మండల ఎంపీపీ నసరుద్దీన్ మనవరాలు, అక్బర్ సాహెబ్ కుమార్తె వివాహ మహోత్సవం ఎమ్మిగనూరు పట్టణంలోని విశాల గార్డెన్స్‌లో ముస్లిం మతపెద్దలు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖుల సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ శుభకార్యానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందమయం, సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు తెర్నికల్ సురేంద్ర రెడ్డి వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుక ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది..

# జువ్వలపాలెంలో గిరిజనుల 'గృహ నిర్బంధం' ఇంటి ముందు జేసీబీతో భారీ గుంట తీసి రాకపోకలు బంద్!

- అద్దూరు రమణయ్య కుటుంబానికి దారి లేకుండా వేధింపులు,4 రోజులుగా పట్టించుకోని అధికారులు.
- రోడ్డు స్థలాన్ని తవ్వేసి, గ్యాస్ పైపులను ధ్వంసం చేసినా చర్యలు శూన్యం.
- సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్పందించి న్యాయం చేయాలని గిరిజనుల వేడుకోలు.



**నెల్లూరు, జూన్ 7, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఉమ్మడి నెల్లూరు జిల్లానాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని జువ్వలపాలెం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. సమాజంలో అత్యంత వెనుకబడిన ఓ గిరిజన కుటుంబం నివసిస్తున్న ఇంటి ముందు జేసీబీతో భారీ గుంట తీసి, వారిని ఇంటి నుంచి బయటకు రానివ్వకుండా, లోపలికి పోనివ్వకుండా 'గృహ నిర్బంధం' చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

బాధితుల కథనం ప్రకారం.. జువ్వలపాలెం చెరువుగట్టుపై అద్దూరు రమణయ్య, లక్ష్మమ్మ దంపతులు తమ ఇద్దరు ఆడబిడ్డలతో కలిసి గత 30 ఏళ్లుగా ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. కాగా, అదే గ్రామానికి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తి.. సదరు గిరిజన కుటుంబాన్ని అక్కడ నుంచి వెళ్లగొట్టే కుట్రకు తెరలేపాడు. పూర్వం తమ తాతల కాలంలో ఇక్కడ దిబ్బగుంట పోసుకునే వారమని, ఈ స్థలంపై గిరిజనులకు ఎలాంటి హక్కు లేదంటూ వివాదానికి దిగాడు.

### రోడ్డు స్థలం తవ్వకం, గ్యాస్ పైపులు ధ్వంసం:

ఇందులో భాగంగానే సదరు వ్యక్తి గిరిజనుల ఇంటి ముందున్న పంచాయతీ రోడ్డు స్థలాన్ని జేసీబీతో భారీ స్థాయిలో తవ్వించి పెద్ద గుంట తీయించాడు. ఈ క్రమంలో గతంలో అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ గ్యాస్ లైన్ పైపులు సైతం పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇంటి ముందు భారీ గోతిని తవ్వడంతో గత నాలుగు రోజులుగా ఆ కుటుంబం ఇంటి నుంచి కదలలేని, లోపలికి వెళ్లలేని దుస్థితి ఏర్పడింది. ఇద్దరు ఆడపిల్లలతో ఉన్న ఆ కుటుంబం దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతోంది.

### పట్టించుకోని అధికారులు ఎమ్మెల్యే పైనే ఆశలు:

తమకు జరిగిన అన్యాయంపై అమాయకులైన ఆ గిరిజనులు మున్సిపల్ కమిషనర్‌కు, పోలీసులకు, అలాగే తహసిల్దార్‌కు లిఖితపూర్వకంగా వినతి పత్రాలు సమర్పించారు. అయినా రోజులు గడుస్తున్నా ఏ ఒక్క అధికారి కూడా అటువైపు కన్నెత్తి చూడకపోవడం, ఆ గుంటను పూడ్చకపోవడంపై స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా స్థానిక సూళ్లూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రత్యేక చొరవ చూపి, తమపై జరుగుతున్న వేధింపుల నుండి రక్షణ కల్పించి, దారి పునరుద్ధరించి న్యాయం చేయాలని గిరిజన దంపతులు అద్దూరు రమణయ్య, లక్ష్మమ్మ కన్నీరుమున్నీరవుతూ వేడుకుంటున్నారు.

# రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈనెల 9న నెల్లూరు జిల్లాకు రాక

- జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల

**నెల్లూరు, జూన్ 07:**

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈ నెల 9వ తేదీన (మంగళవారం) నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జూన్ 9వ తేదీ ఉదయం 9.35 గంటలకు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి, ఉదయం 10.50 గంటలకు నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిప్యాడ్‌కు చేరుకుంటారని తెలిపారు.

అనంతరం ఉదయం 11.00 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, ఉదయం 11.15 గంటలకు గోలగమూడి రోడ్డులోని కనుపర్తిపాడు వద్ద ఉన్న వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు.

అక్కడ ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 12.40 గంటల వరకు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం 10, 11 మరియు 12వ స్నాతకోత్సవ (కాన్వొకేషన్) కార్యక్రమంలో పాల్గొంటారు.

కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12.50 గంటలకు వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్ నుండి బయలుదేరి, మధ్యాహ్నం 1.05 గంటలకు నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిప్యాడ్‌కు చేరుకుని. మధ్యాహ్నం 1.15 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 1.50 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు.

అక్కడి నుండి మధ్యాహ్నం 2.00 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి మధ్యాహ్నం 2.20 గంటలకు తాజ్ తిరుపతికి చేరుకుని బస చేస్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



దాతకు నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేస్తున్న ఈవో.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఆదివారం విజయవాడ వాస్తవ్యులు అగొల్ల రవీంద్రనాథ్ కుటుంబ సభ్యులు రూ.1,00,116 విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఈవో వేంద్ర త్రినాధరావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# ద్వారకాతిరుమలలో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ యోగ దినోత్సవ' వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. "ప్రతి రోజు యోగా – ప్రతి కుటుంబం ఆరోగ్యం" అనే నినాదంతో, స్వస్థ భారత నిర్మాణమే లక్ష్యంగా దేవస్థానం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది.

ఈ యోగ శిక్షణా తరగతులు జూన్ 7వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు, మొత్తం 15 రోజుల పాటు కొనసాగుతాయి. పద్మాలయ కల్యాణ మండపం వేదికగా ప్రతిరోజూ ఉదయం 7:30 గంటల నుండి 8:30 గంటల వరకు ఈ తరగతులు నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన యోగ శిబిరంలో ఆలయ ఉన్నతాధికారులు, ఏఈఓలు, సూపరింటెండెంట్లు, ఇంజనీరింగ్ అధికారులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు మాట్లాడుతూ... యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నివారణ, ఏకాగ్రత పెంపు మరియు ఆధ్యాత్మిక వికాసం కలుగుతాయని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం యోగాను అలవర్చుకోవాలన్నారు.

# నేడుకలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పిఆర్జిఎస్ నిర్వహణ

- మీకోసం -- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల

**నెల్లూరు, జూన్ 07 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే లిప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పి ఆర్ జి ఎస్ ను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం యాప్ గవర్నమెంట్ ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సం2బంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చును.కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది.అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి రోజువారీగా పంచాయతీ నీటి సరఫరా

- పంచాయతీ సెక్రెటరీ పరమానందరావు వెల్లడి

**మొగల్తూరు జూన్ 7 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**




మొగల్తూరు పంచాయతీ గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా నేటి నుంచి ప్రతిరోజూ పంచాయతీ కుళాయిలు ద్వారా నీటి సరఫరా నిర్వహించనున్నట్లు పంచాయతీ సెక్రెటరీ పరమానందరావు తెలిపారు. గ్రామంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని అన్ని వార్డులకు సమానంగా నీటి సరఫరా అందేలా చర్యలు చేపట్టామని, ఎక్కడైనా నీటి సరఫరాలో అంతరాయం కలిగితే వెంటనే పంచాయతీ కార్యాలయానికి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. నీటి వృథాను నివారిస్తూ ప్రతి కుటుంబం అవసరమైన మేరకే వినియోగించుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలకు నిరంతర తాగునీటి సౌకర్యం కల్పించేందుకు పంచాయతీ యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ప్రజల సహకారంతో నీటి నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపడతామని పరమానందరావు తెలిపారు.

# ఆప్కాస్ కార్మికుల పర్మినెంట్ కై ఉద్యమిద్దాం.---ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపు

**జనసముద్రం న్యూస్,ఏలూరు సిటీ,జూన్ 7 వ తేదీ**





ఆప్కాస్ కార్మికుల పర్మినెంట్ కై దశల వారి ఉద్యమం చేపట్టాలని ఏ.పీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఏలూరు నగర కమిటీ సమావేశం తీర్మానించింది. ఏ.పీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఏలూరు నగర కమిటీ సమావేశం స్థానిక ఐ.ఎఫ్.టి.యు జిల్లా కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు లావేటి కృష్ణారావు అధ్యక్షతన నేడు జరిగింది. సమావేశం వివరాలను యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. వెంకటేశ్వరరావు నేడు పత్రికలకు తెలిపారు. ఈ సమావేశంలో ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు మరియు ఏ.పీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సోమయ్య లు పాల్గొని మాట్లాడారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక రాష్ట్రాల్లో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేస్తున్నారని, కానీ మన ఆంధ్రప్రదేశ్ లోనే పర్మినెంట్ చేయకపోవడం చాలా అన్యాయం అని అన్నారు. ఇటీవల పంజాబ్ రాష్ట్రంలో 70 వేలకు పైగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశారని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భవిష్యత్తులో మా రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం ఉండదని ప్రకటించారని వారు తెలిపారు. అలాగే రాజస్థాన్, ఒరిస్సా, తెలంగాణ, కర్నాటక,తమిళనాడు తదితర రాష్ట్రాల్లో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేశారని తెలిపారు. కానీ ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే ఏ ప్రభుత్వం వచ్చిన కూడా పర్మినెంట్ చేయటం లేదని వారు తెలిపారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం చేస్తానని మోసగించిందని, అలాగే జగన్ ప్రభుత్వం చేస్తానని మోసగించిందని వారు అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాలలో దాదాపు 3 లక్షల మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారని, ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం అనేది శ్రమ దోపిడీ అని, ప్రభుత్వాలు ఆ విధంగా శ్రమ దోపిడీ చేయడం అన్యాయమని పేర్కొందని వారు తెలిపారు. గత 20--25 సంవత్సరాలుగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తూ చాలీచాలని జీతాలతో హీనమైన బ్రతుకు బ్రతుకుతున్నారని వారు తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగితో సమానంగా పని చేస్తున్నప్పటికీ జీతంలో దాదాపు మూడో వంతు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు మరియు ఇతర రాష్ట్రాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రానున్న కాలంలో ఆప్కాస్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం పోరాడాల్సి ఉందని వారు తెలిపారు. ఆప్కాస్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం దశల వారి ఉద్యమం చేపట్టేందుకు ఈ నెల 13వ తేదీన ఏలూరులో జిల్లా సదస్సు ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది. తదుపరి జిల్లా స్థాయిలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఆప్కాస్ ఉద్యోగులను కలుపుకొని జిల్లాస్థాయి కార్యాచరణ చేపట్టాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో మున్సిపల్ ఆప్కాస్ ఉద్యోగులు బంగారు వెంకటేశ్వరరావు, జోసిపిన్, సామ్రాజ్యం, వెంకటేశ్వరమ్మ, రజిని,రమణమ్మ, దానియేలు, అల్లం హనుమంతరావు,బి. కాళిదాసు,పి. విష్ణు, వాసే కిషోర్, తానంకి జార్జి, రేణుకేశ్వరరావు, ఎస్.కనకరాజు, పి.జయకుమార్,కె.మరియన్న, అర్జి గంగాధర్, పంతం చిన్న నాగరాజు, కే.సతీష్, కగ్గా పవన్ కుమార్, ఎస్.కనకరాజు, బంగారు శ్రీను, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు కే.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్బందులకు తెరఎల్‌ఏ సాగరం వద్ద రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**●తిరుపతి ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తికి కేంద్ర మంత్రి స్పందన.**

**నెల్లూరు, జూన్ 7, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**



జాతీయ రహదారి-71 ఆరు లేన్ల విస్తరణ పనుల కారణంగా నాయుడుపేట సమీపంలోని మందబయలు, కారుమంచివారి ఖండ్రిగ, కానూరు, తాళ్వాయపాడు హరిజనవాడ గ్రామాలతో పాటు అవని అపార్ట్‌మెంట్‌కు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంబంధిత గ్రామాల ప్రజలు, అవని అపార్ట్‌మెంట్ నివాసితులు ఈ ఫిబ్రవరిలో తిరుపతి ఎంపీ గురుమూర్తిని కలిసి సమస్యను వివరించారు.

నాయుడుపేట సమీపంలోని ఎల్‌ఏ సాగరం వద్ద బాక్స్ బ్రిడ్జ్ నిర్మించినప్పటికీ సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయకపోవడంతో ఆయా గ్రామాలకు కనెక్టివిటీ లేకుండా పోయిందని, దీంతో ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి అదనంగా సుమారు మూడు కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ, సమస్య పరిష్కారం కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాశారు. స్థానిక ప్రజలు, విద్యార్థులు, రైతులు ప్రతిరోజూ నాయుడుపేట పట్టణానికి వెళ్లే మార్గం మూసివేయబడటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన లేఖలో వివరించారు.

ఈ లేఖకు కేంద్ర రహదారుల శాఖ మంత్రి అజయ్ టమ్టా స్పందిస్తూ, సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ మేరకు తిరుపతి ఎంపీ గురుమూర్తికి పంపిన లేఖలో వివరాలను తెలియజేశారు. ఏప్రిల్ 12న ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. పరిశీలనలో కిలోమీటర్ 54.800 నుంచి 55.100 వరకు ఉన్న బండ్ల బాటను ఆ ప్రాంత ప్రజలు నాయుడుపేట పట్టణానికి చేరుకునేందుకు వినియోగిస్తున్నట్లు గుర్తించామని, జాతీయ రహదారి నిర్మాణం కారణంగా ఆ అనుసంధానం దెబ్బతిన్న విషయాన్ని కూడా అంగీకరించారు.

సమస్య పరిష్కారానికి అవని అపార్ట్‌మెంట్ ప్రాంతంలోని కిలోమీటర్ 54.398 నుంచి ప్రారంభమై, కిలోమీటర్ 54.800 వద్ద ఉన్న బాక్స్ బ్రిడ్జ్‌తో అనుసంధానమయ్యే విధంగా సుమారు 550 మీటర్ల పొడవుతో బండ్ల బాట నిర్మాణ పనులు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ఈ మార్గం పునరుద్ధరణ ద్వారా నాయుడుపేట పట్టణానికి ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు, రహదారులపై ప్రమాదకరమైన క్రాస్ మూవ్‌మెంట్ తగ్గి రోడ్డు భద్రత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించి చర్యలు చేపట్టడం ఆనందదాయకమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్‌లోనూ, కేంద్ర మంత్రిత్వ శాఖల వద్ద నిరంతరం కృషి కొనసాగిస్తానని తెలిపారు.

# బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**జనసముద్రం న్యూస్,బీచ్ రోడ్డు,విశాఖపట్నం, జూన్ 8:**



బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ సహకారంతో ఆదివారం ఉదయం ఆర్.కే. బీచ్‌లోని యోగా విలేజ్ (తేలు అప్పారావు చెట్టు) వద్ద ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.

ఈ వైద్య శిబిరాన్ని ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ డిస్ట్రిక్ట్-101 గవర్నర్ శ్రీ ఆర్.ఆర్.ఎస్. మహేష్ గారు, బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బొట్టా వేణుగోపాలరావు గారు, కార్యదర్శి శ్రీ దండు నాగేశ్వరరావు గారు, శ్రీ మృత్యుంజయరావు గారు, శ్రీ బి. ముఖలింగం గారు, శ్రీ సి.హెచ్. శ్రీరామమూర్తి గారు ప్రారంభించి, కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.

శిబిరంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం డాక్టర్ సి. శ్రీనివాసరావు గారు (జనరల్ ఫిజీషియన్) పాల్గొని ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను సూచించారు. ఈ శిబిరంలో సుమారు 120 మంది వైద్య పరీక్షలు చేయించుకుని సేవలు పొందారు.

ఉచితంగా వైద్య సేవలు అందించిన బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులను, రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్య బృందాన్ని స్థానికులు అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇటువంటి వైద్య శిబిరాలు తరచూ నిర్వహించడం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి శ్రీ దండు నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ, వాకర్స్ క్లబ్ ముఖ్య ఆశయాలైన "నడువు -- నడిపించు, ఆరోగ్యాన్ని పెంపొందించు" అనే నినాదంతో ఆరోగ్య చైతన్యం కల్పించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ, ఉచిత అన్నదానం, అనాథలకు వస్త్రాల పంపిణీ, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంస్థ కృషి చేస్తోందని తెలిపారు.

అనంతరం అధ్యక్షులు శ్రీ బొట్టా వేణుగోపాలరావు గారు, మాజీ కార్యదర్శి ఎస్.పి.వై. నాయుడు గారు వైద్య శిబిరానికి సేవలందించిన డాక్టర్ సి. శ్రీనివాసరావు గారిని, ఇతర ప్రముఖులను సత్కరించారు. అలాగే రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

చివరగా జాలీ వాకర్ శ్రీ వి. సత్యం గారు వందన సమర్పణ చేయగా కార్యక్రమం ముగిసింది.

## ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ వార్నింగ్ :

**జనసముద్రం న్యూస్,ఏలూరు సిటీ,జూన్ 7వ తేదీ**




శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం.పాత కక్షలు, గొడవలను కొనసాగించి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కొత్త చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామనినిబంధనలు ఉల్లంఘించిన వారిని జైలుకు పంపిస్తాం.రౌడీషీటర్లు తమ పాత నేర చరిత్రను విడిచిపెట్టి సత్ప్రవర్తనతో జీవించాలి.సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా మారి కుటుంబ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి.రౌడీషీటర్ల కదలికలపై బీట్ సిబ్బంది, ఇంటెలిజెన్స్ విభాగం నిరంతరం నిఘా ఉంచుతుంది.చిన్న తప్పిదం చేసినా లేదా అసాంఘిక శక్తులతో సంబంధాలు కలిగి ఉన్నా కఠిన చర్యలు తప్పవు.స్థానిక పోలీసుల అనుమతి లేకుండా స్టేషన్ పరిధి దాటి ఇతర ప్రాంతాలకు వెళ్లరాదు.ప్రతి రౌడీషీటర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధిగా హాజరై నమోదు చేసుకోవాలి.రానున్న రోజుల్లో ఎలాంటి ఉద్రిక్తతలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు సహకరించాలి.నిబంధనలు అతిక్రమిస్తే బైండోవర్ చర్యలు చేపడతాం.అవసరమైతే నగర బహిష్కరణ వంటి కఠిన నిర్ణయాలు కూడా తీసుకుంటాం.ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే వారిని ఎంతటి వారైనా సహించం.రౌడీషీటర్లు తమ ప్రవర్తన మార్చుకుని ప్రశాంత జీవనం సాగించాలని ఏలూరు 1వ పట్టణ సి ఐ కె రామకృష్ణ సూచించారు

## కల్పనాయుని చెరువు విందు లో మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 7**



రామాపురం మండలం కల్పనాయుని చెరువు గ్రామంలో వేల్పుల చిన్నప్ప కుమారుడు వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందుకు మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, గడికోట మోహన్ రెడ్డి హాజరయ్యారు.గ్రామానికి చేరుకున్న నాయకులకు గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం గ్రామ ప్రజలతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి ఆత్మీయంగా పలకరించి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు.వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి మాసన వెంకట రమణ,ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాబు, మాజీ సర్పంచ్‌లు వెంకట సుబ్బారెడ్డి, కృష్ణయ్య, వెంకట్రామి రెడ్డి, నాయకులు గజేంద్ర రెడ్డి, సూరం వెంకటసుబ్బారెడ్డి, శ్రీధర్ రెడ్డి, సగినాల శివ శంకర తదితర నాయకులు,కార్య కర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం






**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 7**

రామాపురం మండలం బండపల్లి టోల్ గేట్ సమీపంలోని ప్రేమలయ వృద్ధాశ్రమం ప్రాంగణంలో శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరం ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగింది. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఉచిత వైద్య సేవలను పొందారు.

ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, డయాబెటాలజీ, జనరల్ సర్జరీ, గైనకాలజీ, న్యూరో సర్జరీ తదితర విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించారు. ముఖ్యంగా రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), గుండె సంబంధిత వ్యాధులపై ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సలహాలు మరియు మందులు అందజేశారు. అదనంగా ఈసీజీ , 2డి ఎకో వంటి పరీక్షలు కూడా నిర్వహించారు.

ఈ శిబిరంలో వందలాది మంది రోగులు ఉచితంగా వైద్య సేవలను పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రెస్కో చైర్మన్ శ్రీ ఎస్. కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శ్రీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి, శ్రీ మధుసూదన్ రెడ్డి, ప్రేమలయ అధ్యక్షుడు, గంగిరెడ్డి, మాజీ ఎంపీ గడికోట ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీ గడికోట జనార్ధన్ రెడ్డి, రాజారెడ్డి, మురళీమోహన్ రెడ్డి, సీఈఓ శ్రీ శరత్ బాబు, శ్రీ రఘునాథ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన వైద్యులు మరియు సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

డా. అజయ్ రామనాథ్,
డా. యు.డి. నవీన్ కుమార్,
డా. టి. జయ ప్రకాష్,
డా. యు. వేంకటేశ్వర రెడ్డి,
డా. ఆర్.వి. సుభాష్ రెడ్డి,
డా. సౌజన్య సుమ,
డా. హరి బాబు (న్యూరో సర్జన్). ఈ డాక్టర్లు వైద్య శిబిరంలో సేవలందించారు

## వరదయ్యపాలెంలో ఒక్కసారిగా మారిన వాతావరణం కుండపోత వర్షం







**నెల్లూరు, జూన్ 7, సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఉమ్మడి నెల్లూరు జిల్లా ?వరదయ్యపాలెం మండల కేంద్రమైన వరదయ్యపాలెంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఎండ తీవ్రతతో అల్లాడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై, కుండపోత వర్షం కురిసింది.

# అమ్మకు పాదాభివందనం కార్యక్రమంలో వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి

**●శెట్టిగుంట రోడ్డు పప్పుల వీధిలో ముక్కాల ద్వారకానాథ్ మరియు వారి మిత్రమండలి ఆధ్వర్యంలో జరిగిన అమ్మకు పాదాభివందనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి.**

**నెల్లూరు, జూన్ 7, సముద్రం జిల్లా ప్రతినిధి.**





ఈ సందర్భంగా పట్టాభిరాం రెడ్డి మాట్లాడుతూ అమ్మ గురించి ఎన్ని మాటలు మాట్లాడాలన్నా మాటలు చాలావు మాటలు నేర్పిన అమ్మ గురించి.. మనం ఏమని మాట్లాడగలుగుతాంభగవంతుడు సైతం అమ్మకు బానిసే ఇకపోతే ప్రతి బిడ్డకు అమ్మ విలువ తెలియాలని అమ్మను ఇంతగా గౌరవించాలా అనే ఆలోచనకు ప్రతి బిడ్డకు కలగాలని ఇంతటి గొప్ప కార్యక్రమం ముక్కాల ద్వారకానాథ్ మిత్ర మండలి వారి ఆలోచనకు అభినందనలు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరం నాటికి 3333 మందితో ఈ కార్యక్రమం జరపటం చాలా గొప్ప విషయం ఈ కార్యక్రమం నిర్వహించటానికి ముఖ్య కారణం అయినా ముక్కాల ద్వారకానాథ్ మిత్రమండలి మహిళా విభాగానికి అభినందనలు. తల్లి. బిడ్డ అనురాగం చూడటం నిజంగా చాలా సంతోషకరం అని ఈ అవకాశం ఇచ్చిన కార్య నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# యోగా దినచర్యలో భాగస్వామ్యం కావాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా
- ఒంటిమిట్టలో ఉత్సాహవంతంగా ప్రారంభమైన 12వ ప్రపంచ యోగా దినోత్సవ పక్షోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ జూన్ 7 :**

యోగా తోనే.. సర్వ మానవాళికి ఆరోగ్య యోగం సిద్ధిస్తుందని.. దైనందిన జీవితంలో యోగా భాగస్వామ్యం కావాలని.. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా పిలుపునిచ్చారు.

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. ఆదివారం ఒంటిమిట్ట కోదండరామ స్వామి దేవస్థాన ప్రాంగణంలో యోగాంధ్ర పక్షోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేసీ డా. నిధి మీనా తోపాటు రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన హాజరయ్యారు.

ఈ సందర్భంగా జేసీ డా.నిధి మీనా మాట్లాడుతూ.. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "యోగా పక్షోత్సవాలు" నేటి నుంచి మొదలైందన్నారు. "యోగాంధ్ర క్యాంపెన్ -2026" లో భాగంగా జూన్ 7వ నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న ఈ పక్షోత్సవాల్లో.. యోగా చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. యోగా పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈరోజు నుంచి జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు.

ప్రాచీనకాలం నుండి యోగా సాధనతో.. ఎందరో మునులు, ఋషులు, యోగులు తపోనిష్ట సమయంలో.. అనారోగ్యాలు దరిచేరకుండా యోగాసనాలు, ప్రాణాయామాలు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని తమ సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతలకు యోగ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు.

సబ్ కలెక్టర్ భావన మాట్లాడుతూ.. నేటి ఉరుకులు, పరుగుల జీవనంలో.. చదువులు, ఇళ్లలో పనులు, ఆఫీసుల్లో ఒత్తిళ్ల కారణంగా ఎంతో మంది అనేక శారీరక, మానసిక ఆరోగ్య రుగ్మతలను ఎదుర్కొంటున్నారన్నారు. వీటన్నింటినీ జయించి సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే సులభతరమైన ఆరోగ్య సూత్రం యోగా మాత్రమే అన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రోజులో కొంత సమయాన్ని వ్యాయామం, యోగా, ధ్యానం కోసం కేటాయించాలని కోరారు.

అనంతరం జేసీ, సబ్ కలెక్టర్ యోగాసనాలు వేసి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. అలాగే వివిధ శాఖల జిల్లా అధికారులు కూడా జేసీ తోపాటు యోగాసనాలు వేశారు. యోగామాస్టర్ లు ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలను చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో ప్రశాంతి కేఎంసి అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, జిఎస్డబ్ల్యూ జిల్లా అధికారి మైథిలీ, జిల్లా అధికారులు, ఆయుష్ సిబ్బంది, యోగా శిక్షకులు ప్రసాద్ బృందం, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని తక్షణమే తరలించి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి,




- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 07,2026:**

కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే తరలించి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూడాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి మండలం దేవులవాడ,వేమనపల్లి మండలం గొర్లపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో, దస్నాపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఈ క్రమంలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని త్వరితగతిన కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన వరి ధాన్యం తరలింపు కొరకు అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు.అనంతరం వేమనపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో కలిసి వరి ధాన్యం తరలింపునకు కావలసిన రవాణా సౌకర్యానికి సంబంధించిన కార్యాచరణ పరిశీలించి, రవాణా గుత్తేదారులతో చరవాణి ద్వారా మాట్లాడి అదనపు లారీలను కేటాయించాలని, రానున్న వర్షాకాలం దృష్ట్యా కొనుగోలు చేసిన వరి ధాన్యం యుద్ధ ప్రాతిపదికన ఈరోజు రాత్రి కల్లా తరలించి జిల్లాలో కొనుగోలు ప్రక్రియ ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ముందస్తు హెచ్చరికలు లేకుండా బ్లాస్టింగ్.. గంటల తరబడి నిరీక్షణలో కాలనీ వాసులు

- ఆకలితో అలమటించిన కాలనీ ప్రజలు
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైల్వే స్టేషన్ కాలనీ ప్రజలు




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 7:**

కడప--రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా ఒంటిమిట్ట మండలం రైల్వే స్టేషన్ కాలనీ సమీపంలో ఆదివారం నిర్వహించిన బ్లాస్టింగ్ ప్రక్రియ తీవ్ర వివాదానికి దారితీసింది. కొండను తొలిచేందుకు పేలుడు పదార్థాలతో బ్లాస్టింగ్ చేపట్టిన అధికారులు, ప్రజల భద్రతకు సంబంధించిన నిబంధనలను సక్రమంగా పాటించలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు బ్లాస్టింగ్ నిర్వహించనున్నట్లు అధికారులు కాలనీవాసులకు సమాచారం అందించారు. పేలుడు సమయంలో ఎవరూ ఇళ్లలో ఉండకూడదని సూచించడంతో ప్రజలు చిన్నారులు, వృద్ధులతో కలిసి తమ ఇళ్లను విడిచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయారు. అయితే అధికారులు ప్రకటించిన సమయానికి బ్లాస్టింగ్ నిర్వహించకుండా గంటల తరబడి ఆలస్యం చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ఎండలోనే నిరీక్షించాల్సి రావడంతో ఆహారం, తాగునీటి కోసం అవస్థలు పడ్డారు ఆకలితో అలమటించారు. మధ్యాహ్నం 12:30 గంటలకు జరగాల్సిన బ్లాస్టింగ్ సాయంత్రం 4:00 గంటలకు నిర్వహించడంతో కాలనీవాసుల్లో అసహనం వ్యక్తమైంది. ముందస్తు సమాచారం ప్రకారం ఇళ్లను ఖాళీ చేసిన ప్రజలు దాదాపు మూడు గంటలకు పైగా బయటే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అంతేకాకుండా, బ్లాస్టింగ్‌కు ముందు సాధారణంగా పాటించాల్సిన హెచ్చరిక చర్యలు, సైరన్ మోగించడం వంటి భద్రతా ప్రమాణాలు కూడా సరిగా అమలు కాలేదని స్థానికులు ఆరోపించారు. పేలుడు సమయంలో భారీ శబ్దం వినిపించడంతో చిన్నారులు, వృద్ధులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారని తెలిపారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం అభివృద్ధికి అవసరమే అయినప్పటికీ, ప్రజల భద్రత మరియు సౌకర్యాలను విస్మరించి పనులు చేపట్టడం సరికాదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి బ్లాస్టింగ్ కార్యక్రమాల సందర్భంగా ముందస్తు సమాచారం, ఖచ్చితమైన సమయపాలన, భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించిన ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి, నిర్లక్ష్యానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# ఆహార భద్రతా నిబంధనలు పాటించాలి,

- మంచిర్యాల జిల్లా ఆహార భద్రత అధికారి జి.మహేష్,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 7, 2026: మంచిర్యాల**

జిల్లాలోని హోటళ్ళు, స్వీట్ షాపులు, బేకరీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఆహార సంబంధిత వ్యాపార నిర్వహకులు ఆహార భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మంచిర్యాల జిల్లా ఆహార భద్రత శాఖ అధికారి జి.మహేష్ అన్నారు. ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని నార్త్ ఇన్ హోటల్ లో హోటళ్ళు, స్వీట్ షాపులు, బేకరీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆహార భద్రత శాఖ డిజిగ్నేటెడ్ అధికారి బి. వాసు రామ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి జి. మహేష్, మాట్లాడుతూ ఆహార సంబంధిత వ్యాపారం చేసే వారందరూ భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఆహార ఉత్పత్తులను తయారు చేయకూడదని, ఆహార ఉత్పత్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తాజా నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం జరిగిందని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని తెలిపారు. ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో సంస్థల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 65 మంది ఎఫ్ బి ఓ లు, జిల్లా కేంద్రంలోని హోటళ్ళు, స్వీట్ షాపులు, బేకరీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

# శ్రీ మాధవానంద సరస్వతి స్వామివారికి ఘన స్వాగతం



**ఎల్కతుర్తి జూన్ 7(జనసముద్రం)**

చారిత్రక నగరమైన వరంగల్‌కు విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి నగరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి దేవాలయం కళ్యాణ మండపంలో ఘన స్వాగతం పలికారు. ఆలయ చైర్మన్ వద్దిరాజు వెంకటేశ్వర రావు, ప్రధాన అర్చకులు ఎల్లంబట్ల లక్ష్మణ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, బ్రాహ్మణ సంఘాల నాయకులు పూర్ణకుంభ స్వాగతంతో స్వామివారిని ఆహ్వానించారు.అనంతరం అమ్మవారి దర్శనం కల్పించి, కళ్యాణ మండపంలో స్వామివారి పాదుకలకు పాదపూజ, గురువందన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘాల నాయకులు మోత్కూరి రామేశ్వరరావు, ఐయినవోలు సాయికృష్ణ శర్మ, రాధాకృష్ణ శర్మ, నాగిళ్ల షణ్ముఖ అవధాని, తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ తదితరులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.వందలాది మంది భక్తులు స్వామివారి అనుగ్రహ భాషణాన్ని ఆసక్తిగా ఆలకించారు. ఈ సందర్భంగా స్వామివారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏకైక పీఠం మదనానంద పీఠమని పేర్కొన్నారు.ధర్మరక్షణ, మానవ కళ్యాణం కోసం సమాజమంతా ఏకతాటిపై నడవాలని పిలుపునిచ్చారు.పూర్వ ఆచారాలను పాటిస్తూ భగవన్నామ స్మరణతో ప్రజలు ధార్మిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని, సుఖదుఃఖాలు కర్మఫలితాల ఆధారంగానే వస్తాయని వివరించారు. భక్తి భావన మానవ జీవితంలో ప్రశాంతతను కలిగిస్తుందని, భారతీయ వైదిక ధర్మం, సనాతన సంప్రదాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బ్రాహ్మణ సంఘాలు మరింత కృషి చేయాలని సూచించారు.ప్రస్తుత జీవన విధానంలో అనేక మార్పులు, సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఋషుల పరంపరగా వస్తున్న ఆచార వ్యవహారాలను పాటించడం ప్రతి హిందువు ధర్మమని స్వామివారు పేర్కొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.

# కేతగుడిపిలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

- 36 మందికి పైగా వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ గూటికి
- డా. షేక్ మహబూబ్ వలి సారథ్యంలో కార్యక్రమం




**మార్కాపురం, జూన్ 7 (జన సముద్రం న్యూస్)**

తర్లుపాడు మండలం కేతగుడిపి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీకి ఊహించని స్థాయిలో మద్దతు లభించింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో 36 మందికి పైగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

గ్రామస్తుల ఆహ్వానం మేరకు కేతగుడిపికి చేరుకున్న డాక్టర్ మహబూబ్ వలికి స్థానికులు పూలమాలలు, దుశ్శాలువలతో ఘన స్వాగతం పలికారు. ఆయన నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, గత రెండేళ్లుగా డాక్టర్ మహబూబ్ వలి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, పార్టీ బలోపేతానికి విశేషంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో తమ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పార్టీలో చేరిన వారిలో బేతం కొండయ్య, జాను, దానియేలు, సంతోష్, చిన్న గురవయ్య, కమలమ్మ, గురవయ్య, పీటర్, గురువమ్మ, వెంకటస్వామి, డోలు కోటయ్య, కాటకాల బల్కాసయ్య, ఇలియాక గలయ, కాటకాల బాలయ్య, ప్రశాంతి, సుశీలమ్మ, చిన్నయ్య, కాశ్యమ్మ, జన్నిపోగు ఏసు, కాశయ్య, సన్నీ, సామెల్, నయోమి, కమని, కోటయ్య తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, గౌరవం కల్పించే పార్టీ అని పేర్కొన్నారు. పార్టీలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు, అవకాశాలు ఉంటాయని, సామాన్య కార్యకర్తలు కూడా నాయకులుగా ఎదిగే అవకాశం కాంగ్రెస్‌లోనే సాధ్యమవుతుందని తెలిపారు.

రానున్న రోజుల్లో జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున చేరికల కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల పట్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, మైనారిటీలు, దళితులు, బడుగు బలహీన వర్గాలు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ మహబూబ్ సుభాని సహా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి

- దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు
- విద్యపై పెట్టే ప్రతి రూపాయి.. భవిష్యత్ తరాల కోసం పెట్టుబడి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం జిల్లా, బోనకల్, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆదివారం, జూన్ 7:-**



రాష్ట్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు కేవలం భవనాలు కావని, అవి రేపటి తరాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దే 'దార్శనిక దేవాలయాలు' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివర్ణించారు. విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్లు మండలం లక్ష్మీపురంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాణ్యతతో.. వేగంగా పూర్తి చేయాలి. నిర్మాణ దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలోని భవన సముదాయాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాలినడకన తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్ విభాగాలు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వేదికలుగా నిలిచే మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ ల్యాబ్ భవనాల పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిబంధనల ప్రకారం అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పనులను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారులను (కాంట్రాక్టర్లను) ఆదేశించారు. ఆలోచనే ఒక పెట్టుబడి! విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి. కేవలం వ్యయం కాదు, అది రాబోయే భవిష్యత్ తరాలను శక్తివంతంగా నిర్మించడం కోసం పెట్టే అద్భుతమైన పెట్టుబడి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లక్ష్మీపురం స్కూల్ ఆవరణ అంతా తిరుగుతూ పనుల ప్రగతిని స్వయంగా అంచనా వేసిన డిప్యూటీ సీఎం. సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్, మెకానికల్ ల్యాబ్ భవనాల నిర్మాణ నాణ్యతపై అధికారులకు కీలక సూచనలు. గడువులోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారులకు డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు.

# కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 7**



లక్కిరెడ్డిపల్లిమండలంలోని అప్పకొండయ్యగారిపల్లి గ్రామం చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ కృష్ణారెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా కృష్ణారెడ్డి సేవలను ఆయన స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలోఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకులు దీన్నేపాటి గజేంద్రారెడ్డి, నాగేంద్ర బాబు, సభపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.